www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# రక్తదాన ఉద్యమానికి ప్రోత్సాహం..

## శ్రీరామ్ ఫౌండేషన్ అనూషకు రెడ్ క్రాస్ అవార్డు




**రాయదుర్గం,జూన్15.అక్షర టైమ్స్:** ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురంలో ఘనంగా నిర్వహించిన ఉత్తమ రక్తదాన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాయదుర్గం పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు కుమారి అనూష ఉత్తమ రక్తదాన అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో రక్తదాన సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి విశేష సేవలందిస్తున్న వ్యక్తులను సత్కరించారు. ఈ సందర్భంగా అనూష కి అవార్డు ప్రదానం చేయడం విశేషం.అవార్డు అందుకున్న అనంతరం అనూష మాట్లాడుతూ, "రక్తదానం అనేది ప్రాణదానం. ఒకరి రక్తదానం మరొకరికి జీవం పోస్తుంది. యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అవసరమైన సమయంలో రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలను కాపాడాలని" పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు, పలువురు సామాజిక సేవకులు అనూష కి అభినందనలు తెలియజేస్తూ, ఆమె సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# రెండేళ్లలో రూ.2వేల కోట్లు.. ఇది మా ట్రాక్ రికార్డ్

- ఐదేళ్లలో మోసాలు, దౌర్జన్యాలు, దాడులు ఇది మీ రికార్డ్
- రెండేళ్ల పాలనపై పేరూరులో నియోజకవర్గ స్థాయి సమావేశంలో పరిటాల సునీత
- రూ.1.60 కోట్లతో నిర్మించిన రోడ్లు ప్రారంభం
- ఎమ్మెల్యే సునీతకు గ్రామంలో ఘన స్వాగతం
- పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే కాలువ పనులు చేసి చూపిస్తాం... పరిటాల సునీత





**అనంతపురం,జూన్15.అక్షర టైమ్స్:** రెండేళ్లలో 2వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ట్రాక్ రికార్డ్ మాదని.. ఐదేళ్లలో మోసాలు, దాడులు, దౌర్జన్యాలు చేసిన రికార్డ్ వైసీపీదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీలో 2సంవత్సరాల పాలనపై (నమ్మకం అభివృద్ధి సంక్షేమం) నిర్వహించిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు గ్రామస్తులు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ బాణసంచా కాలుస్తూ గ్రామంలోకి ఆహ్వానించారు. ముందుగా పేరూరు పంచాయతీలో 1కోటి 60 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత రెండేళ్ల పాలనపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన నాయకులు కూడా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై లబ్ధిదారులు పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ సమావేశంలో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గతంలో గ్రామాల్లో ఎక్కడ అభివృద్ధి కనిపించేది కాదని నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సంక్షేమ కార్యక్రమాల విషయంలో కూడా పార్టీలు చూస్తూ తమకు అన్యాయం చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏం అభివృద్ధి జరిగిందని ప్రశ్నిస్తున్న వారు నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసినా, గడపలో చూసినా కనిపిస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలు అందుకునే లబ్ధిదారులను అడిగితే ఈ ప్రభుత్వం చేసే పనుల గురించి చెబుతారన్నారు. కేవలం వైసీపీ నాయకులకు మాత్రమే అభివృద్ధి సంక్షేమం అన్నవి కనిపించడం లేదన్నారు. వారు కళ్లు ఉండి కూడా చూడలేని కబోదుల్లా మారారని విమర్శలు చేశారు. అందుకే వెన్నుపోటు అంటూ నిరసనలు చేస్తున్నారని, వీరిని చూసి జనమే నవ్వుకుంటున్నారని అన్నారు. ఐదేళ్లపాటు ప్రగల్భాలు పలికిన నాయకుడు ప్రజలకు ఏ మంచి చేయకుండా, భూకబ్జాలు దాడులు దౌర్జన్యాలు చేసిన ఫలితంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినా కూడా ఆయన తన ప్రవర్తన మార్చుకోవడం లేదని మహిళలని కూడా చూడకుండా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని అది వారి సంస్కృతికి నిదర్శనమని ఎమ్మెల్యే సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఎంత రెచ్చగొట్టినా కూటమి పార్టీల నాయకులు సంయమనంతో ఉండాలని సూచించారు. రాప్తాడు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి జరిగిందన్న వారికి సమానంగా ఆమె లెక్కలతో సహా వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక అడుగు కూడా ముందుకు పడని పేరూరు ప్రాజెక్టు పనులను మరోసారి ప్రారంభించామన్నారు. 804 కోట్లతో జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే కాలువ పనులు ప్రారంభించామని, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ పనులను కూడా త్వరలో ప్రారంభిస్తామని, వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో 400 కోట్లతో రేమాండ్స్ పరిశ్రమ తీసుకొచ్చామన్నారు. స్వయం సహాయక సంఘాలకు 385 కోట్ల రుణాలు, ప్రతినెల 41 వేల పైచిలుకు మందికి 18 కోట్లకుపైగా ఈ 24నెలల్లో సుమారు 450 కోట్ల పెన్షన్ అందించాం. అన్నదాత సుఖీభవ కింద 101 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. 84 కోట్లతో తాగునీటి సౌకర్యం, శ్రీ70 కోట్ల ఉపాధి నిధులతో 1250 సిసి రోడ్లు, 6కోట్ల జడ్పీ నిధులతో 23రోడ్లు, 12 కోట్లతో 23 తారు రోడ్లు, 2.50 కోట్ల వీూ నిధులతో 25 పనులు, 1 కోటి 52 లక్షల డిఎంఎఫ్ నిధులతో 6 పనులు, 8 కోట్లతో హెల్త్ క్లీనిక్ లు, 57 కోట్లతో 51 ఆర్.అండ్.బి రోడ్లు, 9కోట్లతో గోకులం షెడ్లు నిర్మించామన్నారు. 58కోట్లతో హార్టికల్చర్ కింద రైతులకు సహాయం చేశామని, 7కోట్లతో ఎస్ఎస్ఏ పాఠశాలల అభివృద్ధి, 16కోట్లతో 4 విద్యుత్ సబ్ స్టేషన్లు, 400 పైగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్, 20కోట్లతో ఉపాధిహామీ పనులు, 2 కోట్లతో చెరువుల మరమ్మతులు, సీఎంఆర్ఎఫ్ కింద 1300 మందికి 10 కోట్ల రూపాయలు సహాయం చేశామన్నారు. 2కోట్లతో రాప్తాడు రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేశామని, ఆయన నిజంగా అంత తోపు అయితే ఐదేళ్లలో ఆ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయలేదో సమాధానం చెప్పాలన్నారు. దీంతోపాటు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని చెప్పారు. ఇలా చెబుతూ పోతే రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం ఎంతో చేశామని.. మనం చేసిన అభివృద్ధిని ప్రతి చోటా చర్చించే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూటమి పార్టీ నాయకులకు సూచించారు. మేము వైసీపీ నాయకుల్లాగా ప్రగల్భాలు పలికి వెళ్లిపోయే వాళ్ళం కాదన్నారు. మాట ఇచ్చామంటే ఖచ్చితంగా చేసి చూపిస్తామని.. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు పూర్తి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత స్పష్టం చేశారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ విషయంలో ఆర్టీఈ చట్ట సవరణ చేయాలి


- ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర అధ్యక్షులు జీ.హృదయ రాజు




**అనంతపురం,జూన్15.అక్షర టైమ్స్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 జిల్లా సబ్ కమిటీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.హృదయ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్ సర్వీసు టీచర్లకు టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా ఆర్టీఈ చట్టంలోని షెడ్యూల్ 23 (2) సవరణ చేయడం తప్ప మరో మార్గం లేదని ఆ దిశగా రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై కొత్త ఉత్సాహంతో పాఠశాలల్లో విద్య బోధనలో నిమగ్నం అవ్వాల్సిన తరుణంలో రాష్ట్రంలో సుమారు లక్ష మంది, దేశవ్యాప్తంగా సుమారుగా 34 లక్షల మంది ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ వృత్తి ప్రవేశానికి కావలసిన పూర్తి విద్యార్హతలు సాధించి, డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా జరిగిన పరీక్షలో ఉత్తీర్ణులై ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించి సుమారు 20 నుండి 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందిస్తూ ఆర్టీఈ చట్టం అమలులోకి రాకపూర్వమే ఉద్యోగాలలో చేరిన ఉపాధ్యాయులకు టెట్ విషయంలో ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ ద్వారా రాష్ట్రంలోనూ దేశంలోనూ తీవ్ర ఆందోళనలో ఉన్న లక్షలాది మంది ఉపాధ్యాయుల పక్షాన నిలబడాలని కోరుతున్నాం. అదేవిధంగా విద్యావ్యవస్థలో ప్రధానమవుతున్న బోధనేతర కార్యక్రమాలు రద్దు చేయాలని,12వ పీఆర్సీ విషయంలో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించి వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30 శాతం ఇంటీరియర్ రిలీఫ్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిల చెల్లింపులు, పెండింగ్ డీఏలు, కేంద్ర మెమో నెంబర్ 57 తదితర ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చోటు చేసుకుంటున్న కాలయాపనను ప్రభుత్వం తక్షణం దృష్టి సారించి పరిష్కరించాలని లేనిపక్షంలో ఏపీటీఎఫ్ గా, ఉమ్మడి వేదికల ద్వారా ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.రవీంద్ర, బి. హనుమప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి ఆర్ శ్రీనివాస నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు కే.అశోక్ నాయక్, మహమ్మద్ రఫీ, ఐసియా జాతీయ కౌన్సిలర్ వెంకటరెడ్డి, రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యులు సాకే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, సాయినాథ్ రెడ్డి, నాగరాజు, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, హనుమంతు, ఫక్రుద్దీన్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తిరుపాల్ నాయక్, వివిధ మండలాల నాయకులు నారాయణ నాయక్, ఎర్రిస్వామి, మంగళ కుంట నాగరాజు, శ్రీనివాసులు, ఎల్లప్ప, బ్రహ్మానంద రెడ్డి, వెంకటరమణ నాయక్, హుస్సేన్ ఖాన్, బాలాజీ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బడి ప్రారంభం రోజే విద్యా కానుక ఇవ్వలేరా.?

- ప్రభుత్వ విద్యార్థుల మీద కూటమి ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఎందుకు?
- గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో స్కూల్ మొదటి రోజే విద్యా కానుక పంపిణి
- జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చిన వైస్సార్సీపీ విద్యార్థి, యువజన నాయకులు
- ప్రభుత్వ విద్యని నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- కార్పొరేట్ విద్యకి కొమ్ముకాస్తూ ప్రభుత్వ విద్యకి తూట్లు పొడుస్తున్న కూటమి సర్కారు






**అనంతపురం,జూన్15.అక్షర టైమ్స్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే విద్యా సామగ్రిని అందించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం విడాలని కోరుతూ వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో యువజన, విద్యార్థి నాయకులు జిల్లా కలెక్టర్ ఆనంద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కరువు జిల్లాగా పేరొందిన అనంతపురంలో పేద విద్యార్థులు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలు, షూస్, సాక్స్, బెల్ట్‌లు, ఇంగ్లీష్--తెలుగు నిఘంటువులు,వర్క్‌బుక్స్ వంటి కనీస అవసరాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడ్డారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జగన్ అన్న విద్యా కానుక ద్వారా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులు సమయానికి అందించారన్నారు. సీయంగా జగన్ పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించారని గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ విద్యను నీరుగార్చే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన బాధ్యతను పక్కనపెట్టి,విద్యార్థుల సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేయాల్సిన సమయంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, పేద విద్యార్థులను మరింత ఇబ్బందులకు గురిచేసే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. డిజిటల్ యుగంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ట్యాబ్‌లు అందించి, నాణ్యమైన ఐబీ సిలబస్ ఆధారిత విద్యను అందించే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యను హక్కుగా కాకుండా భారంగా మార్చే విధానాలను వెంటనే విరమించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. అనంతపురం వంటి వెనుకబడిన జిల్లాల్లో విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయ ప్రయోగాలు చేయొద్దని హితవు పలికారు. వెంటనే విద్యా కానుక ను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ యువజన విభాగం నగర అధ్యక్షులు శ్రీనివాస్ గురుదత్త, ఉపాధ్యక్షులు ఉదయ్,వినీత్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల విజయ్ కుమార్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నగర అధ్యక్షులు కైలాష్ నాయకులు నంద కిషోర్, సాయి, పులి కార్తికేయ, గౌరీ శంకర్, శారిక్, లోకేష్, రాహుల్ రెడ్డి, శివ, రఫీ, ఫయాజ్, గంగ శివుడు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల గేటు విరిగిపడి విద్యార్థికి గాయాలు






**ఉరవకొండ,జూన్15.అక్షర టైమ్స్:** మండల పరిధిలోని వెలిగొండ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాఠశాల ప్రహరీ గేటు ఒక్కసారిగా విరిగిపడటంతో మూడో తరగతి విద్యార్థి చెన్నరాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. భోజన విరామ సమయంలో విద్యార్థులు ఆటలలో నిమగ్నమై ఉండగా, కొందరు విద్యార్థులు ప్రహరీ గేటు పట్టుకుని ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో గేటు అకస్మాత్తుగా విరిగిపడటంతో చెన్నరాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. దీనిని గమనించిన ఉపాధ్యాయులు, స్థానికులు వెంటనే స్పందించి విద్యార్థిని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన వైద్యులు, బాలుడి పరిస్థితి దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు . ఈ ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేయాలని, పాతబడి ఉన్న గేట్లు, భవనాలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# కల్లూరు రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యలు పరిష్కరించాలి

## మన గ్రామసమస్య మన అందరిబాధ్యత కదలిరండి





**పామిడి/గార్లదిన్నె,జూన్15.అక్షర టైమ్స్:** కల్లూరు గ్రామపంచాయతీలోని రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య దినదినం తీవ్రమైతున్నదని, వర్షం వచ్చిన ప్రతిసారి ఆంధ్ర బ్రిడ్జిలో నడుములోతు వర్షం నీరు చేరడంతో ప్రజలు రాకపోకలకు కష్టతరంగా ఉన్నదని, కొన్ని వందల విద్యార్థులు పాఠశాలకు కాలేజీలకు రావాలంటే ప్రమాదకరంగా ఉందని, ఈ అండర్ బ్రిడ్జి గుండా దాదాపు 12 గ్రామాల ప్రజలు, విద్యార్థులు రాకపోకలు నిరంతరం పయనిస్తుంటారని, ఈ సమస్య వల్ల విద్యార్థులు వర్షాకాలం చదువులు మానేయవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. దోమలు ఈగలు విశేషాలు కీటకాలు పురుగులు ఈనీటిలో జీవిస్తున్నాయని, ఇందులో బాటసారులు అడుగు పెట్టాలంటే బిక్కు బిక్కు మంటూ భయపడి పోతున్నారని, ఈసమస్యపై గ్రామీణ ప్రాంతం వారు కల్లూరు ప్రాంతం వారు కలసికట్టుగా సమావేశం ఏర్పడాలని, రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల భవిష్యత్తు కోసమైన కల్లూరు రైల్వే జంక్షన్ స్టేషన్ మేనేజర్ కు, అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరుకు వినతి పత్రం అందించుటకు కలసికట్టుగా రావాలని ప్రజలు కోరుతున్నారు.

# యాదవ సోదరులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఘటనలను ప్రభుత్వం ఉపేక్షించరాదు



**పామిడి,జూన్15.అక్షర టైమ్స్:** ఏపీ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా నాగులప్పలపాడు మండలం ఈదుముడి గ్రామంలో యాదవ సోదరులపై జరిగిన దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని, బాధితులకు రాష్ట్రప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని అనంతపురం జిల్లా యాదవసంఘం అధ్యక్షులు జి.రామకృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. ఈమేరకు అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుకి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాదవ సోదరులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి ఘటనలను ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించకూడదని అన్నారు. బాధిత కుటుంబాలకు తగిన రక్షణ కల్పించడంతో పాటు వారి భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి దాడులు ఏజిల్లాలోనూ పునరావృతం కాకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా నాగలప్పులపాడు నేరస్తులపై వేగంగా దర్యాప్తు పూర్తి చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని, తద్వారా ప్రజల్లో ప్రభుత్వం మీద విశ్వాసం పెంపొందుతుందన్నారు..ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం, బలహీన వర్గాలకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్ కోరారు.కార్యక్రమంలో యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ యాదవ్ విద్యార్థినాయకుడు చంద్రశేఖర్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, సంఘం నాయకులు ఆదినారాయణ యాదవ్, , వెంకటేష్ యాదవ్,జైపాల్ యాదవ్,సాయి యాదవ్, హేమంత్ యాదవ్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపిన భార్య అరెస్ట్



**యాడికి,జూన్15.అక్షర టైమ్స్:** అనంతపురం జిల్లా యాడికి మండలం పెద్దపేటలో ఈనెల 12న జరిగిన శివప్రసాద్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. మృతుడు మద్యానికి బానిసై భార్య హైమావతిని చిత్రహింసలకు గురిచేసేవాడని సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ వేధింపులు భరించలేక ఆమె రోకలిబండతో తలపై కొట్టి భర్తను చంపినట్లు విచారణలో నిర్ధారణ అయిందన్నారు. నిందితురాలు హైమావతిని సోమవారం పోలీసులు అధికారికంగా అరెస్టు చేసి, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండు తరలించారు.

# పట్టణాన్ని అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం,జూన్15.అక్షర టైమ్స్:** రాయదుర్గం పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో పట్టణ అభివృద్ధి కోసం దాదాపు రూ.13 కోట్ల నిధులను ప్రత్యేకంగా సమీకరించి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. రాయదుర్గం పట్టణంలోని 11వ వార్డు పరిధిలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రూ.60 లక్షల వ్యయంతో సుమారు 15 సిమెంట్ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా, మున్సిపాలిటీకి సొంత ఆదాయంతో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకపోయినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక సహకారంతో ప్రభుత్వం నిధులను సమకూరుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నేమకల్లు పర్యటన సందర్భంగా రాయదుర్గం మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితిని వివరించగా, రాబోయే ఐదేళ్లలో రూ.50 కోట్ల మేర నిధులు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ హామీ మేరకు ఇప్పటికే వివిధ రూపాల్లో రూ.13కోట్ల నిధులు అందాయన్నారు. త్వరలో నిలిచిపోయిన రైల్వే వంతెన నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తామన్నారు. వచ్చే మూడు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే రాయదుర్గం పట్టణంలో ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో రూ.78 కోట్లతో అమృత్2 పథకాన్ని ఇటీవల ప్రారంభించామన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తయితే రాయదుర్గంలో దాదాపు రూ.140 కోట్ల విలువైన అభివృద్ధి పనులు అమలైనట్లు అవుతుందని వివరించారు. వీటితోపాటు భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి రాయదుర్గం పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. రాయదుర్గం పట్టణ ప్రజలు తనకు 16 వేల మెజార్టీ ఇచ్చారని, వారి రుణం తీర్చుకోవడం కోసం అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్ని వినియోగించి మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, కురుబ ప్రశాంతి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, పూజారి శివ,డబ్బిడి శివ, సుమలత,గుద్దిటి లోకేష్,రావుత్ రాజశేకర్, ఎల్లప్ప, ఆటో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో యోగాంధ్ర-2026 కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- ధర్మవరంలో యోగాసనాలు చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చుకోవాలి
- వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కాదు... ముందే నివారణే ఉత్తమం
- యువత యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి
- ఆరోగ్యకర ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యోగా కీలకం : మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం,జూన్15.అక్షర టైమ్స్:** రాష్ట్ర ప్రజలందరూ యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా, తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకొని జీవన విధానంగా మార్చుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర 2026 లో భాగంగా సోమవారం ధర్మవరం పట్టణంలో చేనేత (వీవర్స్), వ్యాపార, వాణిజ్య వర్గాల (Business Community) కోసం ప్రత్యేక థీమాటిక్ యోగా కార్యక్రమాన్ని పట్టణంలోని సాయిబాబా దేవాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.... యోగాను సంవత్సరంలో ఒక రోజు నిర్వహించే కార్యక్రమంగా కాకుండా, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడులు, అనారోగ్యకర అలవాట్ల కారణంగా అనేక రకాల వ్యాధులు ప్రజలను వేధిస్తున్నాయని తెలిపారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కోసం పరుగులు పెట్టే పరిస్థితి రాకముందే, అసలు వ్యాధులు దరిచేరకుండా యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మంత్రి అన్నారు. యోగా శరీరానికే కాదు, మనసుకు కూడా శాంతిని, ఏకాగ్రతను, సానుకూల ఆలోచనలను అందిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 45 నిమిషాల నుంచి ఒక గంట వరకు యోగా సాధన చేయాలని సూచించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం పొదుపు చర్యలను పాటిస్తూ, తక్కువ ఖర్చుతోనే గరిష్ట ఫలితాలు సాధించే లక్ష్యంతో 15 రోజుల పాటు వివిధ వర్గాల కోసం థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వైద్యులు, పోలీసులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, వ్యాపారస్తులు తదితర వర్గాలందరికీ ప్రత్యేక యోగా సెషన్లు ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి యోగాను చేరువ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, నేటి తరం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, డిజిటల్ జీవనశైలికి ఎక్కువ సమయం కేటాయించడం వల్ల శారీరక చురుకుదనం తగ్గిపోతుందని, అలాగే మానసిక ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో యువత యోగాను తప్పనిసరిగా తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగా యువతలో క్రమశిక్షణ, ఏకాగ్రత, సహనం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తుందని, చదువులోనూ, ఉద్యోగ జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహాయపడుతుందని మంత్రి వివరించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ఆరోగ్యవంతమైన యువతే బలమైన రాష్ట్రాన్ని, శక్తివంతమైన దేశాన్ని నిర్మిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమైన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి యోగా కీలకంగా దోహదపడుతుందని, అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "వికసిత భారత్" సంకల్ప సాధనలో కూడా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం అత్యవసరమని మంత్రి తెలిపారు. ఇప్పటి డిజిటల్ యుగంలో యోగా నేర్చుకోవడం మరింత సులభమైందని, వివిధ డిజిటల్ ప్లాట్‌ఫార్ములు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ వీడియోల ద్వారా ఇంటి వద్ద నుంచే యోగా సాధన ప్రారంభించవచ్చని మంత్రి సూచించారు. చిన్నచిన్న యోగా అలవాట్లు కూడా దీర్ఘకాలంలో గొప్ప ఆరోగ్య ఫలితాలను అందిస్తాయని చెప్పారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికార యంత్రాంగానికి, యోగా శిక్షకులకు, మరియు పాల్గొన్న చేనేత, వ్యాపార వర్గాల ప్రతినిధులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... మన చుట్టూ ఉన్న పర్యావరణం, జంతువుల కదలికలను పరిశీలించి మన రుషులు మకరాసనం, మర్కటాసనం, మార్జాలాసనం, ఉష్ట్రాసనం, శశాంకాసనం, వృక్షాసనం వంటి వివిధ యోగాసనాలను రూపొందించారని, ప్రకృతితో మమేకం కావడానికి యోగా ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.కేవలం 15 నిమిషాల యోగా సాధనతోనే శరీరంలో రక్తప్రసరణ మెరుగవుతుందని, ప్రాణవాయువు అంది శరీరం ఉత్తేజితం, ప్రశాంతతను పొందుతుందని వివరించారు. ఈ శారీరక సౌకర్యం, ఆనందం డబ్బులు ఇస్తే లభించేవి కావని, నిరంతర సాధనతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వం ఆయుష్ శాఖ ద్వారా ఉచిత లింకులను అందిస్తూ ఆన్‌లైన్ క్లాసుల ద్వారా కోట్లాది మందికి యోగాను చేరువ చేస్తోందని, తాను కూడా ఆన్‌లైన్ ద్వారానే యోగాను ఫాలో అవుతున్నానని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి ఒక్కరిలో సంకల్పం పెరిగినప్పుడే ఆసుపత్రులకు వెళ్లే వారి సంఖ్య తగ్గి దేశ ఆరోగ్యం మెరుగవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, రోజుకు కనీసం అరగంట పాటు యోగా చేస్తామని ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... మారుతున్న జీవనశైలి కారణంగా ఎదురవుతున్న రకరకాల వ్యాధులు, ఆరోగ్య సమస్యలకు యోగా ఒక అద్భుతమైన పరిష్కారమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ, యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ థిమాటిక్ యోగా ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే నేడు ధర్మవరంలోని చేనేత (వీవర్స్), వ్యాపార, వాణిజ్య వర్గాల ప్రతినిధులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు. ఈ విశేష కార్యక్రమంలో ధర్మవరం ఇన్‌చార్జ్ ఆర్డీఓ సువర్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, జిల్లా అధికారులు ,స్థానిక వ్యాపార ప్రముఖులు, యోగా సాధకులు ఎన్డీఏ కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.



# రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ లో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- ధర్మవరం హాకీ టోర్నమెంట్ ముగింపు వేడుకలలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్ ఘన ముగింపు... విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు
- క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయి
- ధర్మవరంలో త్వరలో ఆధునిక టర్ఫ్ హాకీ కోర్టు ఏర్పాటు చేస్తాం
- ధర్మవరాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతాం --- మంత్రి సత్యకుమార్ యాదవ్







**ధర్మవరం,జూన్15.అక్షర టైమ్స్:** ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో ధర్మాంబా అసోసియేషన్ 75 వసంతాల వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.... క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, మంచి ఆరోగ్యం మరియు క్రమశిక్షణకు పునాది అని తెలిపారు. ముఖ్యంగా యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, జట్టు భావన, పోరాటస్ఫూర్తి పెరుగుతాయని అన్నారు. నేటి యువత ఆరోగ్యంగా, దృఢంగా ఎదగాలంటే క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలి. చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలక భూమిక పోషిస్తాయి అని మంత్రి పేర్కొన్నారు. ధర్మాంబా అసోసియేషన్ 75 సంవత్సరాలుగా క్రీడా సంస్కృతిని పరిరక్షిస్తూ హాకీ వంటి గొప్ప క్రీడను ప్రోత్సహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. భవిష్యత్తులో ధర్మవరం రాష్ట్రస్థాయి మాత్రమే కాకుండా జాతీయ స్థాయి క్రీడా కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. ధర్మవరం ప్రాంతంలో క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలో త్వరలోనే ఆధునిక టర్ఫ్ హాకీ కోర్టు ఏర్పాటు చేస్తామని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. టోర్నమెంట్ చివరి రోజు జరిగిన ఉత్కంఠభరిత పోటీలలో అనకాపల్లి మరియు అన్నమయ్య జిల్లాల జట్లు జాయింట్ విన్నర్స్‌గా నిలిచాయి. అనంతపురం జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. వ్యక్తిగత ప్రతిభకు సంబంధించిన అవార్డుల్లో అన్నమయ్య జిల్లాకు చెందిన హితేష్, సత్యసాయి జిల్లాకు చెందిన రఫీ, అనకాపల్లి జిల్లాకు చెందిన హర్ష కమల్ తమ అత్యుత్తమ ప్రదర్శనతో బెస్ట్ ప్లేయర్స్ ఆఫ్ ది టోర్నమెంట్ పురస్కారాలను అందుకున్నారు. విజేతలకు మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ట్రోఫీలు, బహుమతులు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాంబా అసోసియేషన్ సభ్యులు, హాకీ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ చాణుక్యరాజు, హాకీ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రటరీ హర్షవర్ధన్, వైస్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, సత్యసాయి జిల్లావైస్ ప్రెసిడెంట్ గౌరీ ప్రసాద్, ఉడుముల రామచంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, మారుతి, సభ్యులు అమునుద్దీన్ ,కిరణ్, ఫిజికల్ డైరెక్టర్లు రఘునాథరావు, ఓబులేసు,కోచ్ హుసేన్ వివిధ జిల్లాల కార్యదర్శులు, హాకీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.




# జనత వారధి బృందం తరపున డివిజన్ ప్రజల తరపున వినతి పత్రాన్ని అందజేస్తున్న బిజెపి నాయకులు

**గుంతకల్,జూన్15.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణం నందు గల విషయం సైబర్ నేరాల నియంత్రణ, బాధితులను నగదు రికవరీ ప్రక్రియలోసమర్థవంతమైన దర్యాప్తు, కేసు అధ్యయనం (case study), రికవరీ పెంపుదల మరియు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వినతిపత్రం. మేము " జనతా వారధి " బృందం తరపున డివిజన్ ప్రజల తరపున వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఈ వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాము అని తెలియజేస్తూ అలాగే భారతీయ జనతా పార్టీ వినతి పత్రం ఇస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నాగసముద్రం శ్రీదేవి,అసెంబ్లీ ఇంచార్జ్ కొలిమి రామాంజనేయులు సీనియర్ నాయకులు విజయలక్ష్మి కె లక్ష్మి చంద్రశేఖర్ బీజేవైఎం డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ జనతా వారిధి డివిజన్ (కన్వీనర్ గుంతకల్ జిలకర విక్రమ్ బీజేవైఎం డిస్టిక్ సెక్రటరీ అఖిల నాయుడు, బీజేవైఎం మండల ప్రెసిడెంట్ అనిల్ కుమార్, బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



**పెద్దవడుగూరు,జూన్15.అక్షర టైమ్స్:** మండల కేంద్రమైన పెద్దవడుగూరులోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. ఎంపీటీసీ పదవీ కాలం ముగిసే సమయం దగ్గర పడుతున్నా మూడేళ్ళుగా జీతాలు లేవు. ఎంపీడీఓ కార్యాలయం సమస్యలు తీరడం లేదని ఎంపీటీసీ రామన్న అధికారులపై ధ్వజమెత్తారు. సోమవారం ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ పథకాలను గురించి వివరించారు. ఎన్నికల కమీషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ను పకడ్బంధీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బిఎల్ ఓ లు ఓటర్ల ఇంటి వద్దకు వచ్చిన వివరాలు సేకరిస్తారని వారికి ఓటర్లు సహకరించాలని తహసీల్దార్ ఉషారాణి సూచించారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రజలు తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉంటే సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశాలు ఉన్నాయని ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. పండ్ల తోటల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతోందని ఏపీఓ విజయభారతి తెలిపారు. గుత్తి అనంతపురం గ్రామ సచివాలయం అద్దాలను మందుబాబు లు ధ్వంసం చేస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవడానికి అధికారులు కృషి చేయాలని ఎంపీటీసీ రామగోవింద్ అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. మండలానికి 500 క్వింటాళ్ళు వేరుశనగ విత్తనం ను కేటాయించారని రైతులు ఆర్ఎస్ కే లద్వారా విత్తనం కోసం దరఖాస్తు చేసుకుంటే అధికారులు త్వరగా అందించడానికి వీలవుతుందని ఏఓ మునికృష్ణ తెలిపారు. ఆర్టీసీ, హార్టీకల్చర్, ఫారెస్ట్, మత్స్యశాఖ, విద్య తదితర శాఖల అధికారులు. గైర్హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నెట్టికంటయ్య, ఈఓఆర్డీ శ్రీదేవి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఆంజనేయులు, డిప్యూటీ ఎంపీడీఓ నాగిరెడ్డి, పలు శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ ను సన్మానించిన కూటమి నాయకులు



**రాయదుర్గం,జూన్15.అక్షర టైమ్స్:** రాయదుర్గం తాసిల్దార్ సూర్య ప్రతాప్ ను పట్టణంలోని తెలుగుదేశం నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు ఘనంగా సన్మానించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ మీ సహాయ సహకారాలు పేద ప్రజలకు అందించాలని కోరగా తహసిల్దార్ సూర్య ప్రతాప్ స్పందిస్తూ మా కార్యాలయానికి వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తానని అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన ఫిర్యాదులను తన పరిధి లోనే వెంటనే పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, పూజారి శివ , ఇండియన్ గ్యాస్ కృష్ణ, డాక్టర్ షబ్బీర్, కమతం శ్రీనివాసులు, కిష్టప్ప ఆనంద్ రెడ్డి, జమీల్ ఖాన్ వీఆర్వో చిత్తయ్య , నాగప్ప తదితరులు పాల్గొన్నారు. తాసిల్దార్ సానుకూలంగా స్పందించినందుకు మేము సంతోషం వ్యక్తం చేశా మనీ కూటమి నాయకులు అన్నారు.

## పైపుల దొంగలకు చుక్కలు చూపించిన రూరల్ ఎస్సై మరియు సిఐ



**గుంతకల్,జూన్15.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణం ఈరోజు రూరల్ ఎస్సై బాలముని మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు మరియు డీఎస్పీ ఆదేశాల మేరకు, సి ఎ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు గుంతకల్ మండలం తిమ్మాపురం పరిసర ప్రాంతాలలో రైతుల పొలాల్లో ప్లాస్టిక్ పైపులు, మరియు వాటర్ స్వింకర్లు, దొంగలిస్తూ వాటిని అమ్మడం మరొక పొలాల్లో దొంగలించడం ఈ ఇద్దరు వ్యక్తులు జల్సాలకు పాల్పడుతున్నారని విషయం తెలుసుకున్న రూరల్ వారిని వెంబడించి తిమ్మాపురం గ్రామం నందు గల కేకే నర్సరీ నందు ఉన్నట్లు సమాచారం వచ్చినది వెంటనే మా పోలీస్ సిబ్బంది ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి దగ్గర్నుంచి వారితో ఉండు వంటి ప్లాస్టిక్ పైపులు మరియు వాటర్ స్పింకర్లు స్వాధీనం చేసుకోవడమైనది వాటి విలువ ఒక లక్ష 75 వేల రూపాయలు అంచనా వేశారు ముద్దాయి పేర్లు 1 తలారి వినోద్ కుమార్ వయస్సు 19 సం తండ్రి తలారి చిన్న వీరాంజనేయులు తిమ్మాపురం, 2 వెంకట అప్పల నాయుడు వయస్సు 34 సం తండ్రి అనంతరావు తిలక్ నగర్ గుంతకల్ పట్టణం. వారిద్దరిపై కేసు నమోదు చేసి కోర్టుకి హాజరు పరిచయమని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు పునాది అంగన్‌వాడీ విద్యే: ప్రేమకుమారి




**పామిడి,జూన్15.అక్షర టైమ్స్:** పామిడి పట్టణంలో గల ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ ప్రేమకుమారి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమకుమారి మాట్లాడుతూ, మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు వరకు అంగన్‌వాడీలో విద్యాభ్యాసం చేయడం ద్వారా పిల్లలకు మంచి పునాది ఏర్పడుతుందని, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. చిన్నారులకు ఆశీస్సులు అందించి వారి ఉజ్వల భవిష్యత్తును కోరారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అట్టలు,పెన్సిల్లు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని బహుమతులుగా అందజేశారు. అలాగే పిల్లల తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రానికి కుక్కర్, క్యాన్‌తో పాటు ఇతర అవసరమైన వస్తువులను వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రేమకుమారి, సుశీల, షకూన్ బీ తోపాటు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారు.

## పుట్లూరు మండల తహసీల్దార్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు



వ్యవసాయ ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో రైతులకు ఉపయోగించే డీజిల్, పెట్రోల్‌పై 90 శాతం సబ్సిడీ కల్పించాలని కోరారు. అలాగే ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగతో పాటు కందులు, కొర్రలు, రాగులు, ఆముదం తదితర విత్తనాలను 90 శాతం సబ్సిడీతో ఆర్బీకేల ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్. గోపాలకృష్ణ, కార్యదర్శి ఎస్. గోపాల్ యాదవ్, నాయకులు ఎం. చంద్రశేఖర్ యాదవ్, బుసగాని చిన్ని కృష్ణుడు యాదవ్, ఎం. పూలరంగడు, బి. ఓబుళరెడ్డి, కె. సబీనా, కె. చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కోదండ రామస్వామి, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవములు



**ఆమడగూరు,జూన్15.అక్షర టైమ్స్:** అమడగూరు మండల చీకరేవులపల్లి, పంచాయతీ పరిధిలోని బలకవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించినటువంటి శ్రీ కోదండ రామస్వామి దేవాలయం అంగరంగ వైభవంగా నిర్మించారు అందులో భాగంగానే భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది మండల వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల నుండి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులకు అన్ని సౌకర్యాలు మర్యాదలు ఘనంగా నిర్వహించారు ఈ ఈ ప్రతిష్టాపన,కార్యక్రమానికి భక్తాదులు గ్రామస్తులు మండలంలో అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీస్సులు అందుకున్నారు శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి మూడు రోజులపాటు పూజలు అందుకున్నారు ఆ దేవాలయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు పలక వారి పల్లి గ్రామస్తులు ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అతీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం భజనలు నిర్వహించారు ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# రాజకీయాల్లో వైసీపీ ఓ విషనాగు.!








**రాయదుర్గం,జూన్15.అక్షర టైమ్స్:** రాజకీయాల్లో వైసీపీ ఓ విషనాగు లాంటి పార్టీ అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఎన్డీయే కూటమి పాలనకు రెండేళ్లు నిండిన సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం కల్యం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. అయిదేళ్ల జగన్ అరాచక పాలనలో చిన్నాభిన్నమైన వ్యవస్థలను రెండేళ్లలో గాడిలో పెట్టిన దార్శనికుడు చంద్రబాబు నాయుడన్నారు. ఎన్నికల హామీల్లో 90శాతం నెరవేర్చడంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులకు రాష్ట్రాన్ని స్వర్గధామంగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలను జీర్ణించుకోలేని జగన్ రెడ్డి అనునిత్యం ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. అత్యంత పారదర్శకంగా మెగా డీఎస్సీ ని నిర్వహిస్తే దానిపై కూడా సత్యదూరమైన ఆరోపణలకు జగన్ అండ్ కో తెగబడుతోందని విమర్శించారు. ఇలాంటి విష పార్టీకి రాష్ట్రంలో ఎక్కడ తావు లేకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఇదే నేపథ్యంలో అనుక్షణం పేద ప్రజల బాగోగులు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. తద్వారా మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సహకారంతో రాయదుర్గం ప్రాంతానికి ఎక్కువ నిధులు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టసుఖాలు, ఇబ్బందులు, అవస్థల గురించి పదేపదే వారికి విన్నవించడం జరుగుతోందన్నారు. గడిచిన రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమం లో ఇతర ప్రాంతాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా మనం ముందుకు వెళుతున్నామన్నారు. రాబోయే మూడేళ్లలో ఇదే విధమైన సహకారాన్ని ప్రజల నుండి తాను ఆశిస్తున్నానన్నారు. రాయదుర్గం ప్రజల అభివృద్ధి, సంక్షేమం మినహా తనకు ఇతరత్రా ఎలాంటి పనులు లేవన్నారు. రాయదుర్గమే తన ప్రపంచం అన్నట్టు స్థానికంగా ఉంటూ ఇక్కడ ప్రజలతో నిత్యం కలసి మెలసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ఎక్కడ రాజకీయ పరమైన గొడవలు ఉండమని స్పష్టం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎవరి పనులు వారు చేసుకోవచ్చన్నారు. 2024 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే 90% హామీలను నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలను కూడా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో ప్రధానంగా జీడిపల్లి నుండి భైరవాణితిప్ప ప్రాజెక్టుకు నీటిని తీసుకువెళ్లే కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. త్వరలో మాల్యం బ్రాంచ్ కెనాల్ పనులు కూడా ప్రారంభిస్తున్నట్లు వివరించారు. అమృత్ బి2, జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించే పనులు కూడా చేపడుతున్నామన్నారు. అలాగే నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. టిడిపి అంటేనే పేదల పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రతి పేదకు కూడు, గుడ్డ, గూడు అనే నినాదంతో పార్టీని స్థాపించారన్నారు. ఆడపడుచులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తూ స్వయం సాధికారత సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కోటి మంది మహిళలతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోపాలమిత్ర వినోద్ కుమార్‌పై ఫిర్యాదు.. అర్హుడైన నిరుద్యోగికి అవకాశం ఇవ్వండి

**- కలెక్టర్‌కు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు ఫిర్యాదు**





**పుట్టపర్తి,జూన్15.అక్షర టైమ్స్:** కొత్తచెరువు మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన గోపాలమిత్ర వినోద్ కుమార్ ప్రభుత్వ విధులు నిర్వహిస్తూనే రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, తలారి కొండప్ప సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమంలో సమర్పించిన వినతిపత్రంలో గోపాలమిత్రగా విధులు నిర్వహిస్తున్న వినోద్ కుమార్ రాజకీయ సమావేశాల్లో పాల్గొనడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభుత్వ బాధ్యతల్లో ఉన్న వ్యక్తి రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని వివరించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాలని, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే వినోద్ కుమార్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరారు. అలాగే ఆ స్థానంలో అర్హత కలిగిన నిరుద్యోగ యువకుడికి అవకాశం కల్పించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలకు దూరంగా ఉండాల్సిన బాధ్యత ఉందని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు చేపట్టి నిష్పక్షపాత విచారణ జరిపించాలని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులు, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు,తలారి కొండప్ప కోరినట్లు తెలిపారు.

# ఉపాధ్యాయులపై యాప్‌ల భారం తగ్గించాలి

**- బోధనకే పరిమితం చేయాలి.. అదనపు భారం వద్దు**



**పుట్టపర్తి,జూన్15.అక్షర టైమ్స్:** ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వైఎస్సార్టీఏ (వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్) శ్రీ సత్యసాయి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. జిల్లా పాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం నాయకులు తమ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని, పీఆర్‌సీ కమిషన్‌ను వెంటనే నియమించి 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులను విద్యేతర కార్యక్రమాల నుంచి పూర్తిగా మినహాయించి బోధనకే పరిమితం చేయాలని, వివిధ యాప్‌ల భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయరాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు నెలనెలా పదోన్నతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు, అరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలను ఆలస్యం చేయకుండా చెల్లించాలని కోరారు. ఎంటీఎస్ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్సార్టీఏ నాయకులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసీపీ నాయకుడిని పరామర్శించిన వీరాంజనేయులు





**పామిడి,జూన్15.అక్షర టైమ్స్:** మండలంలోని జి.కొట్టాల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు నాగేశ్వరరెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎడిసిసి బ్యాంక్ జిల్లా మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు సోమవారం అతని స్వగ్రామంలోని స్వగృహమునకు వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకొని యధా ప్రకారం వైఎస్ఆర్సిపి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు తోపాటు శ్రీనివాస్ రెడ్డి రమేష్ రెడ్డి,రామాంజి,సోమశేఖర,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిధులపై రగడ

**- ఫీల్డ్ అసిస్టెంట్‌పై అవినీతి ఆరోపణలు**

**- నిధుల కాల్ చేశారంటూ ఫీల్డ్ అసిస్టెంట్ పై కూలీల ఆగ్రహం**



**ఉరవకొండ,జూన్15.అక్షర టైమ్స్:** ఉపాధి హామీ కార్యాలయం వద్ద సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంకుడు గుంతల పనులకు సంబంధించిన నిధులను కాజేశాడని ఆరోపిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ రవి నాయక్‌పై కూలీలు దాడికి దిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఉరవకొండ మండలంలోని లత్తవరం తండాకు చెందిన రవి నాయక్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. గ్రామానికి మంజూరైన ఇంకుడు గుంతల పనుల నిధుల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ గ్రామస్తులు, కూలీలు ఉపాధి హామీ కార్యాలయం వద్ద ఆయనను నిలదీశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆగ్రహానికి గురైన కొందరు కూలీలు రవి నాయక్‌పై దాడికి దిగారు. దీంతో కార్యాలయ పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం సంబంధిత వ్యక్తులను ఉరవకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు. గ్రామస్తులు చేసిన ఆరోపణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు, నిధుల దుర్వినియోగం జరిగిందా లేదా అనే అంశాలపై విచారణ అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# నీటి సంరక్షణతోనే రైతుకు అధిక లాభాలు



**ఉరవకొండ,జూన్15.అక్షర టైమ్స్:** పొలాన్ని, నీటిని సంరక్షించుకోవడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాధాకుమారి తెలిపారు. సోమవారం ఉరవకొండ మండలంలోని పెద్దకౌకుంట్ల గ్రామంలో "ఖేత్ బచావో అభియాన్" పొలం సంరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరోగ్యకరమైన నేల, సమతుల్య ఎరువుల వినియోగం, అధిక దిగుబడులు, రైతుల శ్రేయస్సు వంటి అంశాలపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూమి సారవంతతను బట్టి ఎరువులు వినియోగించాలని సూచించారు. పొలాల్లో నీటి సంరక్షణ పద్ధతులు పాటిస్తూ లోతుదుక్కులు చేయడం వల్ల పంటలు ఎండబారే పరిస్థితులను తట్టుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వేరుసెనగ, ఆముదం, కంది, సజ్జ వంటి మెట్ట పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ లక్ష్మీకళ్యాణి, డాక్టర్ నరసింహులు, ఆత్మ ఏటీఎం కిన్నెర, ఎంపీఈఓ అంజి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోతులనాగేపల్లిలో విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**- రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- ధర్మవరం నియోజకవర్గ రైతులకు 12,928 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాల కేటాయింపు**

**- 72,289 క్వింటాళ్లలో ధర్మవరంకే భారీ కేటాయింపు... రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం**

**- రైతు సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం**

**- ఎఫ్పీవో లతో రైతు శక్తి రెట్టింపు... సంఘటిత వ్యవసాయమే భవిష్యత్తు -- మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- గతంలో వివక్ష... ఇప్పుడు పారదర్శక సంక్షేమం**

**- ప్రజా పాలనలో జవాబుదారీతనం మా బలం**

**- విమర్శలు ప్రతిపక్ష హక్కు... సద్విమర్శలు ప్రభుత్వానికి మార్గదర్శకం**

**- మాటలు కాదు... చేతల్లో రైతు సంక్షేమం చూపిస్తున్న కూటమి ప్రభుత్వం: మంత్రి సత్యకుమార్ యాదవ్**





**ధర్మవరం,జూన్15.అక్షర టైమ్స్:** ధర్మవరం నియోజకవర్గం, పోతులనాగేపల్లి గ్రామంలో ఖరీఫ్ 2026--27 సీజన్‌కు సంబంధించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న నాణ్యమైన వేరుశనగ విత్తనాలు, ఉచితంగా కందులు మరియు ఇతర పచ్చి ఎరువుల విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పాల్గొని లబ్ధిదారులైన రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు సంక్షేమాన్ని కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ మరియు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యతతో చూస్తున్నారని తెలిపారు. ఖరీఫ్ 2026--27 సీజన్‌కు శ్రీ సత్యసాయి జిల్లాకు మొత్తం 72,289 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించగా, అందులో ధర్మవరం నియోజకవర్గానికి మాత్రమే 12,928 క్వింటాళ్లు కేటాయించబడటం రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఇందులో ధర్మవరం మండలానికి 3,413 క్వింటాళ్లు, బత్తలపల్లి మండలానికి 2,306 క్వింటాళ్లు, తాడిమర్రి మండలానికి 1,840 క్వింటాళ్లు, ముదిగుబ్బ మండలానికి 5,369 క్వింటాళ్లు కేటాయించామని వివరించారు. వేరుశనగ విత్తనాలను రైతులకు 40 శాతం సబ్సిడీపై అందిస్తున్నామని, గతంలో వేరుశనగ మద్దతు ధర రూ.4,000 వద్ద ఉండగా ప్రస్తుతం అది రూ.7,263 దాటిందని తెలిపారు. నాణ్యమైన విత్తనం, ఆధునిక సాగు పద్ధతులు, సరైన మార్కెటింగ్ కలిస్తే రైతు ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఒకప్పుడు రాయలసీమలో వ్యవసాయం అంటే కరువు, విద్యుత్ సమస్యలు, నీటి కొరత, అప్పులు గుర్తుకు వచ్చేవని, కానీ ఇప్పుడు పరిస్థితులు మారుతున్నాయని మంత్రి అన్నారు. బిందు సేద్యానికి 50% వరకు సబ్సిడీ, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు సహాయం, హార్టికల్చర్ పథకాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలు రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని చెప్పారు. పీఎం - కిసాన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో రూ.4.3 లక్షల కోట్లకు పైగా నేరుగా జమ చేయబడిందని, పంట నష్టాలకు బీమా రక్షణగా పంట బీమా పథకం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. భూసారాన్ని కాపాడుకోవడం కోసం సాయిల్ హెల్త్ కార్డులు ప్రవేశపెట్టడం మోదీ ప్రభుత్వ కీలక నిర్ణయమన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని మంత్రి హెచ్చరించారు. క్యాన్సర్ వంటి వ్యాధుల పెరుగుదలకు అనారోగ్యకర వ్యవసాయ పద్ధతులు కూడా ఒక కారణమని పేర్కొంటూ, రైతులు క్రమంగా సేంద్రీయ వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. రైతులు ఒకే పంటపైన ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలు, అధిక ఆదాయం వచ్చే వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలని, మార్కెట్ డిమాండ్‌ను అర్థం చేసుకొని సాగు చేస్తే మంచి లాభాలు సాధ్యమని అన్నారు. ఖీుతీఎవతీ ూతీశీఆబఎవతీ ూతీస్త్రుఅఱఓ్‌ఱశీఅం (ఖీూం) ద్వారా రైతులు సంఘటితమై కంపెనీలా పనిచేస్తే ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్, ఎగుమతుల్లో మరింత బలం వస్తుందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు ఇప్పుడు రహదారులు నిర్మాణం జరుగుతోందని చెప్పారు. సీ.సీ కొత్తకోట సచివాలయ పరిధిలోనే సుమారు రూ.3 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఉప్పనేసిన పల్లి -- చిగిచర్ల, మోట్లమర్రి, వసంతపురం, చింతలపల్లి తదితర గ్రామాలకు రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతోందన్నారు. పోతులనాగేపల్లి పరిసర ప్రాంతాల్లో నీటి లభ్యత పెంచేందుకు వాటర్ షెడ్ ప్రాజెక్ట్ ప్రతిపాదన ఇప్పటికే పంపించామని, జూ= లేదా ప్రభుత్వ నిధుల ద్వారా ఆ పనిని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రాబోయే కాలంలో వర్షాభావ పరిస్థితులు మరింత పెరగవచ్చని, అందుకే ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటలు చెప్పే ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత దీపం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. గతంలో రాజకీయ వివక్షతో సంక్షేమ పథకాలు అమలు చేసేవారని, కానీ ఇప్పుడు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా న్యాయం జరుగుతోందని తెలిపారు. విమర్శలు చేయడం ప్రతిపక్ష ధర్మమైతే, సద్విమర్శల నుంచి మంచి సూచనలు స్వీకరించి లోపాలు సరిచేసుకోవడం తమ ప్రభుత్వ విధానమని చెప్పారు. చివరిగా, రెండేళ్ల క్రితం ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదానికి తాను రుణపడి ఉన్నానని, ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో డీఏవో నారాయణ నాయక్, తాసిల్దార్ దేవరాజు, ఎంపీడీవో లలిత, ఏడీఏ ఎల్.లక్ష్మ నాయక్, ఏంఏవో ముస్తఫా, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, ఏపీ సీడ్ కార్పొరేషన్ డైరెక్టర్ కాటమయ్య, బిజెపి రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, మాజీ ఎంపీపీ మద్దిలేటి తదితర ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉచిత విద్య దూరం చేస్తున్న కార్పొరేట్ స్కూళ్లు

**- ఆర్టీఈ అమలులో నిర్లక్ష్యంపై యూఎస్ఎఫ్ఐ ఆగ్రహం**

**- జాయింట్ కలెక్టర్‌కు వినతి.. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**



**పుట్టపర్తి,జూన్15.అక్షర టైమ్స్:** విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) కింద పేద విద్యార్థులకు కల్పించాల్సిన 25 శాతం ఉచిత సీట్లను జిల్లాలోని అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు అమలు చేయకుండా పేద కుటుంబాల పిల్లలకు విద్యను దూరం చేస్తున్నాయని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) నాయకులు ఆరోపించారు. ఆర్టీఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ ఎదుట యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సి. పవన్‌కుమార్, జిల్లా కన్వీనర్ టి. అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పేద విద్యార్థుల కోసం 25 శాతం ఉచిత సీట్లు కేటాయించడం తప్పనిసరి అయినప్పటికీ జిల్లాలోని అనేక విద్యాసంస్థలు ఈ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా పక్కన పెడుతున్నాయని విమర్శించారు. పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆర్టీఈ చట్టంపై సరైన సమాచారం ఇవ్వకుండా ఉచిత విద్య అవకాశాలను దూరం చేస్తున్నారని వ్యక్తం చేశారు. కొన్ని విద్యాసంస్థలు ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల నుంచే పుస్తకాలు, యూనిఫారాలు, ప్రత్యేక ఫీజులు, ఇతర ఖర్చుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా నారాయణ, శ్రీచైతన్య, భాష్యం తదితర కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యను వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం మోపుతున్నారని మండిపడ్డారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మొత్తం సీట్ల సంఖ్య, ఆర్టీఈ కింద కేటాయించాల్సిన ఉచిత సీట్ల వివరాలు, ఖాళీల సమాచారాన్ని పాఠశాలల నోటీసు బోర్డులపై తప్పనిసరిగా ప్రదర్శించేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. ఆర్టీఈ నిబంధనలను పాటించకుండా పేద విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయించని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే ఆయా పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే యాజమాన్యాలను ఉపేక్షించరాదని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని, లేకపోతే విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని యూఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు సి. పవన్‌కుమార్, జిల్లా కన్వీనర్ టి. అవినాష్‌రెడ్డి, ఎంసీపీఐ(యూ) నాయకుడు సురేందర్‌తో పాటు విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు






దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)


# కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలి

– వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి



**బుక్కరాయసముద్రం,జూన్15.అక్షర టైమ్స్:** వైఎస్సార్సీపీకి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను చూసి టీడీపీ నాయకులు జీర్ణించుకోలేక నిరాధార ఆరోపణలకు దిగుతున్నారని వైఎస్సార్సీపీ బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ నెల 12వ తేదీన మాజీ మంత్రి, శింగణమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారని, ఆ అపూర్వ స్పందన చూసిన స్థానిక టీడీపీ నాయకులు రాజకీయ అసూయతో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి పాలనకు సొంత పార్టీ నాయకులే అడ్డంకిగా మారారని, ముందుగా ఆ అంతర్గత విభేదాలను సరిచేసుకోవాలని హితవు పలికారు. డా. సాకే శైలజానాథ్‌ను విమర్శించే అర్హత గానీ, స్థాయి గానీ టీడీపీ, కూటమి నాయకులకు లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి శైలజానాథ్ చేసిన సేవలు ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా అమలు చేశామని, అయితే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయాయని, వాటి పరిష్కారం కోసం డా. సాకే శైలజానాథ్ ప్రజల తరఫున నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్న టీడీపీ నాయకులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు శైలజానాథ్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని, ప్రజా పాలనకు బదులు దోపిడీ పాలన సాగిస్తోందని విమర్శించారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే గానీ, టీడీపీ నాయకులు గానీ స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని వారు మాజీ మంత్రి డా. సాకే శైలజానాథ్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీపై చేస్తున్న తప్పుడు విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో శింగణమల నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగరడం ఖాయమని, డా. సాకే శైలజానాథ్ ఎమ్మెల్యేగా గెలవడం సత్యమని, రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని గువ్వల శ్రీకాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్లు ఎల్లారెడ్డి గువ్వల శ్రీకాంత్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆంజనేయులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పార్వతి, పబ్లిసిటింగ్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పూల నారాయణస్వామి, బుల్లె ఈశ్వరయ్య, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు మారుతి, నారాయణస్వామి, ప్రభుదాస్, సూరి, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి


చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

## బిఎల్ఓ లకు కిట్లు ఏ న్యూ మా రేటర్ ఫామ్స్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్,జూన్15.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** గుంతకల్ పట్టణం నందు గల మున్సిపల్ కార్యాలయం లో సోమవారం ఉదయం నిర్వహించిన బిఎల్ వో ల కిట్లు ఎ న్యూ మ రేటర్ ఫామ్స్ పంపిణీ ప్రక్రియను మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి స్వయంగా పరిశీలించి అలాగే ఓటరు నమోదు పనులను వేగవతంగా చేయాలని బాధ్యత యు వ్యవహరించాలని బిఎల్ వో లను మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వీట్ స్టాల్ బేకరీ వర్కరు ఆత్మహత్య



**పామిడి,జూన్15.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని ఎద్దులపల్లిరోడ్డు అంబేద్కర్ సర్కిల్లో గల స్వీట్ స్టాల్ బెంగళూరు బేకరీలో కొన్ని ఏళ్లుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న సతీష్ (25) అను యువకుడు సోమవారం ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురికి చెందిన వ్యక్తిగా సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఆర్‌టీఈ విద్యాహక్కు చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి : యూఎస్ఎఫ్ఐ

– ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్




**ఉరవకొండ,జూన్15.అక్షర టైమ్స్:** రాష్ట్రవ్యాప్తంగా విద్యాహక్కు చట్టం--2009ను సమగ్రంగా అమలు చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల కింద చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేయడాన్ని అరికట్టాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఖూఫీ×) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మంజు నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉరవకొండ తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 25 శాతం ఉచిత సీట్లకు సంబంధించిన బకాయిలను రాష్ట్ర సమగ్ర శిక్ష ద్వారా ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులపై అదనపు ఫీజుల భారం మోపుతున్నాయని ఆరోపించారు. రెన్యువల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అనధికారికంగా భారీ మొత్తాలు వసూలు చేస్తున్నప్పటికీ, సంబంధిత విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. విద్యాశాఖ అధికారులకు ఈ వ్యవహారాలు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. తక్షణమే ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, ఉచిత సీట్లపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా జిల్లా విద్యాశాఖ అధికారులు పత్రికా ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అభి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వైయస్ జగన్ మర్యాదపూర్వకంగా కలిసిన

సింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ



**బుక్కరాయసముద్రం,జూన్15. అక్షర టైమ్స్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై విభాగం కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివ రెడ్డి , యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యానికి చేయూతనివ్వండి

– జిల్లా కలెక్టర్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి



**ఉరవకొండ,జూన్15.అక్షర టైమ్స్:** జిల్లాలో అక్రిడిటేషన్ కలిగిన అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఉచిత విద్యతో పాటు వైద్య సదుపాయాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు షఫీవుల్లా, ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు, నాయకులు డా.సూర్య జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల దినోత్సవంలో భాగంగా కలెక్టర్‌కు ప్రత్యేక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 700 మందికి పైగా అక్రిడిటేషన్ పొందిన జర్నలిస్టులు ఉన్నారని తెలిపారు. వీరిలో చాలా మంది ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తున్నారని, కొందరికి సరైన వేతనాలు కూడా అందడం లేదన్నారు. ప్రధానంగా పేద జర్నలిస్టులు తమ పిల్లల విద్య, కుటుంబ వైద్య ఖర్చులను భరించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు సమాజానికి సేవ చేస్తున్న నేపథ్యంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, కుటుంబాలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.